RNI-TELTEL/2017/72695

18 జూలై 2023

# శుభ తెలంగాణ

మంగళవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :133

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## అమెరికాలో పిడుగుల ధాటికి వేలాది విమానాల నిలిపివేత



అమెరికాలో ఓవైపు అధిక ఉష్ణోగ్రతలు

మరోవైపు భారీ వర్షాలు, వరదలు

ఈశాన్య అమెరికా రాష్ట్రాల్లో పిడుగులు

నిలిచిపోయిన 2,600 విమానాలు

మరో 8 వేల విమానాల రీషెడ్యూల్

హైదరాబాద్(శుభ తెలంగాణ):అగ్రరాజ్యం అమెరికాలో ఓవైపు అధిక వేడిమి, మరోవైపు భారీ వర్షాలు, పిడుగులు అతలాకుతలం చేస్తున్నాయి. టోర్నడోలు

వివరాలు 2లో..

## గాడిదకేం తెలుసు గంధపు

# చెక్కల వాసన?

వ్యవసాయం అంటే అమెరికాలో అంట్లు తోమడం కాదు డ్రామారావు

మంత్రి కేటీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్... 24 గంటల విద్యుత్ పై చర్చకు సిద్ధమా

- రాహుల్‌కు వడ్లకు, ఎడ్లకు తేడా తెలియదన్న కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ మండిపాటు
- వ్యవసాయం అంటే జూబ్లిహిల్స్ గెస్ట్ హౌస్‌లలో సేద తీరడం కాదన్న టీపీసీసీ చీఫ్



హైదరాబాద్(శుభ తెలంగాణ): రాహుల్ గాంధీకి వడ్లకు, ఎడ్లకు తేడా తెలియదంటూ బీఆర్ఎస్ నేత, మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. వ్యవసాయమంటే అమెరికాలో అంట్లు తోమడం కాదని మండిపడ్డారు. ప్రాసకోసం పాకులాడే గాడిదకేం తెలుసు గంధపు చెక్కల వాసన అంటూ ఎద్దేవా చేశారు. సోమవారం ఈ మేరకు ట్వీట్ చేశారు. "వ్యవ'సాయం' అంటే అమెరికాలో అంట్లు తోమడం కాదు డ్రామారావు.. ఎవుసం అంటే జూబ్లిహిల్స్ గెస్ట్ హౌస్‌లలో సేద తీరడం కాదు.. సినిమా వాళ్లతో పార్టీలు చేసుకోవడం కాదు. అది మట్టి మనసుల పరిమళం.. మట్టి మనుషుల ప్రేమ. ఎడ్లు - వడ్లు అని ప్రాసకోసం పాకులాడే 'గాడిద'కేం తెలుసు గంధపు చెక్కల వాసన" అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. తన ట్వీట్‌కు డ్రామారావు, 'బైబై' 'కేసీఆర్' అనే హ్యాష్‌ట్యాగ్‌లను రేవంత్ జత చేశారు. ఇటీవల రైతులతో రాహుల్ గాంధీ ముచ్చటించిన ఫొటోలను షేర్ చేశారు. వరి మడిలోకి దిగి రాహుల్ నాట్లు వేసిన, ట్రాక్టర్ నడిపిన ఫొటోలను పోస్ట్ చేశారు. రాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటల త్రీఫేజ్ కరెంట్ రావడం లేదని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ట్రాన్స్ కో సీఎండీయే త్రీ ఫేజ్ కరెంట్ సరఫరాపై నియంత్రణ పాటిస్తున్నట్లు వెల్లడించినట్లు చెప్పారు. సీఎండీ ప్రభాకర్ రావే తాము 24 గంటల విద్యుత్ సింగిల్ ఫేజ్ కరెంట్ మాత్రమే ఇస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కేవలం 8 నుంచి 12 గంటల విద్యుత్ మాత్రమే వస్తోందన్నారు. 24 గంటల త్రీఫేజ్ కరెంట్ ఇస్తే రూ. 16 వేల కోట్లు ఖర్చు అవుతాయని..కానీ 24 గంటల కరెంట్ సరఫరా మీద కేసీఆర్. రూ. 8 నుంచి రూ. 9 వేల కోట్లు దోచేస్తున్నారని మండిపడ్డారు. ఉచిత కరెంట్ పై

వివరాలు 2లో..

## బెంగళూరులో ముగిసిన విపక్ష నేతల సమావేశం...

నేడు మరోసారి భేటీ కావాలని నిర్ణయం




బీజేపీని ఎదుర్కోవడం ఎలా అన్నదానిపై ప్రధానంగా చర్చ

2024 ఎన్నికలే ముఖ్య అజెండా

పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహాలపైనా చర్చ

సమావేశానికి హాజరైన జాతీయస్థాయి నేతలు, ముఖ్యమంత్రులు

హైదరాబాద్(శుభ తెలంగాణ): కర్ణాటక రాజధాని బెంగళూరులో జాతీయ విపక్ష నేతల సమావేశం ముగిసింది. ఈ సాయంత్రం ప్రారంభమైన సమావేశం 2 గంటల పాటు సాగింది. విపక్ష నేతలు ఈ కీలక భేటీలో వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా బీజేపీని ఎదుర్కోవడంపై సమాలోచనలు చేశారు. జాతీయ రాజకీయాలు, 2024 ఎన్నికల అంశాలు, పార్టీల మధ్య సమన్వయం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది.

వివరాలు 2లో..

## ఎన్డీయే సమావేశానికి 38 పార్టీలు!

- కొన్నాళ్ళుగా ఎన్డీయే పరిధి పెరుగుతోందన్న జేపీ నడ్డా
- మోదీ పథకాలు, విధానాల సానుకూల ప్రభావంతో ఎన్డీయే ఉత్సాహంగా ఉందని వెల్లడి
- ప్రతిపక్షాల కూటమి స్వార్థ ప్రయోజనాల కోసం ఏర్పడిందని విమర్శ

వివరాలు 2లో..



## వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే మా లక్ష్యం..



హైదరాబాద్(శుభ తెలంగాణ): బెంగళూరులో విపక్షాల మెగా మీట్ జరగను న్న నేపథ్యంలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని 2024 లోక్ సభ ఎన్నికల్లో

వివరాలు 2లో..

## అమిత్ షా చూస్తుండగా రూ. 2,300 కోట్ల డ్రగ్స్ ధ్వంసం

- దేశ వ్యాప్తంగా 1,44,000 కేజీల మాదకద్రవ్యాలను ధ్వంసం చేసిన ఎన్సీబీ
- హైదరాబాద్ యూనిట్ లో 6,590 కేజీల మాదకద్రవ్యాలు
- ఈ కార్యక్రమాన్ని వర్చువల్ గా వీక్షించిన అమిత్ షా

వివరాలు 2లో..



## నా తండ్రి అవినీతిపరుడు.. టిక్కెట్ ఇవ్వొద్దు

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కూతురు

- తన తండ్రిని ప్రజలు ఎందుకు ఎన్నుకున్నారో తెలియదన్న తుల్జాభవానీ
- ఎమ్మెల్యేను ఓడించాల్సింది ప్రజలే అన్న ఎమ్మెల్యే కూతురు
- రాజకీయాలపై ఆసక్తి లేదని స్పష్టీకరణ

వివరాలు 2లో..



## ప్రజలు చేసే పాపాల వల్ల వర్షాలు పడ్తలేవు..

పాపం చేసినా..పుణ్యం చేసినా మీకే



హైదరాబాద్(శుభ తెలంగాణ): లాల్ దర్వాజా బోనాల ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా జులై 17వ తేదీ సోమవారం లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయం దగ్గర రంగం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా అనురాధ పచ్చికుండ పై నిలబడి భవిష్యవా ణి వినిపించారు.

వివరాలు 2లో..



## దేశంలో ఐదేళ్లలో గణనీయంగా

# తగ్గిన పేదరికం

పేదరికం నుండి బయటపడిన 13.5 కోట్ల మంది

పరిగణనలోకి పౌష్టికాహారం, విద్య, శానిటేషన్ తదితర సూచికలు

అత్యధికంగా ఉత్తర ప్రదేశ్ లో 34.4 శాతం తగ్గుదల

హైదరాబాద్(శుభ తెలంగాణ): 2015-16 నుండి 2019-21 మధ్యకాలంలో దేశంలోని పేదల శాతం 24.85% నుండి 14.96%కి తగ్గిందని నీతి ఆ యోగ్ నివేదిక వెల్లడించింది. మొత్తంగా 13.5 కోట్ల మంది ప్రజలు పేదరికం నుండి బయటపడినట్లు నేషనల్ మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ పేరిట విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. ఈ నివేదిక కోసం పౌష్టికాహారం, విద్య, శానిటేషన్, సబ్సిడీ వంట ఇంధనం, శిశుమరణలు, తాగునీరు, బ్యాంకు ఖాతాల వంటి పన్నెండు సూచికలను పరిగణలోకి తీసుకున్నారు. ఉత్తర ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్ లలో పేదరికం అత్యంత వేగంగా తగ్గుతోందని వెల్లడించింది. అత్యధికంగా ఉత్తర ప్రదేశ్ లో 34.3 శాతం పేదరికం తగ్గిందని, ఆ తర్వాత బీహార్, మధ్యప్రదేశ్ ఉన్నట్లు వెల్లడించింది. దేశంలోని పేదల శాతం 2015-16లో

వివరాలు 2లో..

## బీఆర్ఎస్ పార్టీ చంద్రబాబు వారసత్వ పార్టీ

- 'రేవంత్ రెడ్డి కాంగ్రెస్' కాదు... 'చంద్రబాబు కాంగ్రెస్' అంటూ కేటీఆర్ వ్యంగ్యం
- బీఆర్ఎస్ నేతల మూలాలు ఎక్కడున్నాయన్న జీవన్ రెడ్డి
- చంద్రబాబు దయాదాక్షిణ్యాల వల్లే బీఆర్ఎస్ నేతలకు రాజకీయ భిక్ష అని వెల్లడి



వివరాలు 2లో..

## మోదీ అంత బలవంతుడేమీ కాదు




- మోదీకి బలం ఉంటే ఎన్డీయే సమావేశానికి 30 పార్టీలను ఎందుకు పిలిచారన్న ఖర్గే
- విపక్షాల కలయికను చూసి బెంబేలెత్తుతున్నారని వ్యాఖ్య
- ఎన్డీయే సమావేశానికి వస్తున్న పార్టీల పేర్లు చెప్పాలంటూ సవాల్

వివరాలు 2లో..

## సీఎం కేసీఆర్ కుటుంబం పై ఉచ్చు బిగిస్తున్నాం



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ సీఎం కేసీఆర్ కుటుంబం పై ఉచ్చు బిగిస్తున్నా మని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదురుకుంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ విషయంలో కేంద్ర దర్యాప్తు

వివరాలు 2లో..

## గాడిదకేం తెలుసు

# గంధపు చెక్కల వాసన?

- మొదటి పేజి తరువాయి

చర్చకు మంత్రి కేటీఆర్ సిద్ధమా అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సిద్దిపేట, సిరిసిల్ల, చింతమడక, గజ్వేల్, మంత్రి జగదీశ్వర్ రెడ్డి సొంత గ్రామం..ఎక్కడైనా ఏ గ్రామంలో అయినా రైతు వేదికలో 24 గంటల వ్యవసాయ విద్యుత్ సరఫరాపై మంత్రి కేటీఆర్ చర్చకు రావాలన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాపై ప్రభుత్వాన్ని రైతులు ప్రశ్నించాలన్నారు. 9 ఏండ్ల ప్రభుత్వ పాలనపై అన్నదాతలు, ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. రాష్ట్రంలో థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం పేరు మీద 30 శాతం కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు.

# బీఆర్ఎస్ పార్టీ చంద్రబాబు వారసత్వ పార్టీ

హైదరాబాద్ :ఉచిత విద్యుత్ అంశంలో బీఆర్ఎస్ నేతలు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై మండిపడుతున్న నేపథ్యంలో, రేవంత్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్పందించారు. రేవంత్ రెడ్డికి వాస్తవాలు వక్రీకరించడం తెలియదని స్పష్టం చేశారు. వాస్తవాలను వక్రీకరించి మాట్లాడుతోంది మంత్రి కేటీఆరేనని ఆరోపించారు. ఇప్పుడున్నది రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కాదని, చంద్రబాబు కాంగ్రెస్ అంటూ కేటీఆర్ వ్యంగ్యం ప్రదర్శించడం పట్ల జీవన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. అసలు, బీఆర్ఎస్ పార్టీనే చంద్రబాబు వారసత్వ పార్టీ అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు ఎక్కడ్నించి వచ్చారు... టీడీపీ నుంచి కాదా? అసలు... సీఎం కేసీఆర్ మూలాలు ఎక్కడున్నాయి... టీడీపీలో కాదా? అంటూ నిలదీశారు. బీఆర్ఎస్ మంత్రివర్గం పుట్టిందే టీడీపీలో అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ క్యాబినెట్లో 16 మంది మంత్రులు టీడీపీ నుంచే వచ్చారని అన్నారు. చంద్రబాబు దయాదాక్షిణ్యాల వల్లే ఇవాళ బీఆర్ఎస్ నేతలకు రాజకీయ భిక్ష అని వివరించారు. పోచారం శ్రీనివాసరెడ్డి, తలసాని, ఎర్రబెల్లి... వీళ్లందరూ చంద్రబాబు పంచన లేరా? మంత్రి పదవి ఇవ్వలేదనే కదా కేసీఆర్ ఉద్యమం మొదలుపెట్టింది అంటూ జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఇవాళ కాంగ్రెస్ పార్టీ విద్యుత్ పై చర్చ లేవనెత్తినందువల్లే రైతులకు 24 గంటల విద్యుత్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని జీవన్ రెడ్డి తెలిపారు. రైతులకు ఇప్పుడు 24 గంటల విద్యుత్ వస్తోందంటే అది కాంగ్రెస్ పార్టీ చలవేనని అన్నారు.

# నా తండ్రి అవినీతిపరుడు.. టిక్కెట్ ఇవ్వొద్దు

హైదరాబాద్ : జనగామ ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ నేత ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై కూతురు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో బహిరంగంగానే తండ్రితో వాదనకు దిగిన ఆయన కూతురు తుల్జాభవానీరెడ్డి.. తాజాగా తన తండ్రి అవినీతిపరుడని, అసలు ఆయనను ప్రజలు ఎందుకు ఎన్నుకున్నారో తెలియదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేను ప్రశ్నించాల్సింది.. ఓడించాల్సింది ప్రజలే అన్నారు. ప్రజల ఆస్తిని తాను తిరిగి ఇచ్చేసినట్లు చెప్పారు. తన తండ్రి నుండి రూపాయి కూడా తాను తీసుకోలేదన్నారు. కుటుంబం నుండి తనకు ఎలాంటి మద్దతు లేదన్నారు. భూకబ్జా చేసినట్లు ఒక ఎమ్మెల్యే బహిరంగంగా చెప్పినప్పటికీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. ఇటువంటి అవినీతిపరులకు పార్టీ టిక్కెట్ ఇవ్వకూడదని, సొంతంగా పోటీ చేసినా సర్పంచ్‌గా కూడా తన తండ్రి గెలవలేడన్నారు. కేవలం కేసీఆర్ పేరు చెప్పుకొని ఎన్నికల్లో గెలిచారని విమర్శించారు. తనకు రాజకీయాలపై ఎలాంటి ఆసక్తి లేదని, తన వెనుక ఏ పార్టీ లేదని స్పష్టం చేశారు. కబ్జా చేసిన తన తండ్రిని వదిలేసి, తనపై కేసులు పెట్టి వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. జనగామకు వెళ్లి అడిగితే తన తండ్రి గురించి ప్రతి ఒక్కరు చెబుతారన్నారు. ఇప్పుడిప్పుడే తన తండ్రి బాధితులు ఫోన్ చేస్తున్నారని, బయటకొస్తున్నారని ఆమె చెప్పారు.

# ప్రజలు చేసే పాపాల వల్ల వర్షాలు పడ్తలేవు..

- మొదటి పేజి తరువాయి

భవిష్యవాణి..ఏం చెప్పారంటే.. భక్తుల పూజలపై సింహవాహిని మహంకాళి అమ్మవారు సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తుల పూజలను ఆనందంతో అందుకున్నట్లు తెలిపారు. భక్తులకు ఎవరికి ఏమీ కాకుండా చూసుకుంటానని అమ్మవారి అభయం ఇచ్చారు. అయితే వర్షాలు ఆలస్యానికి భక్తులు చేసే పాపాలే కారణమని చెప్పారు. ప్రజలు చేసే పాపాల వల్లే ప్రకృతి వైపరిత్యాలు జరుగుతున్నాయన్నారు అమ్మవారు. ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవాలని అమ్మవారు సూచించారు. ఏం జరగకుండా తాను చూసుకుంటానని సెలవిచ్చారు. భక్తులు ఎక్కడి నుంచి కోరికలు కోరుకుని మొక్కులు చెల్లించుకున్నా..వారి కోరికలను నెరవేరుస్తానని అమ్మవారు తెలిపారు. పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించి..కల్లుతో సాకపెడితే భక్తులను అడుగడుగునా కాపాడుకుంటానన్నారు. శాంతి పూజలు చేసిన తర్వాత ఆడపడుచులకు అన్ని విధాలా మంచి చేస్తానని అమ్మవారి అభయం ఇచ్చారు. ఎవరి మనసులో ఏమున్నా... తన దగ్గరికి వచ్చి పూజలు నిర్వహించి కోరికలు కోరుకుంటే వారి బాధలు తీరుస్తానన్నారు. ఎంత పుణ్యం,పాపం చేసినా భక్తులకే సొంతమని...మంచికాలంలో మంచిగా నడుచుకున్నపుడు మంచే జరుగుతుందన్నారు.

# పొత్తులపైన జగన్ ఫ్యాక్టర్... పవన్ తేల్చేయబోతున్నారా...?



ఏపీ పొత్తుల విషయంలో జగన్ ఫ్యాక్టర్ ఉందా. ఉంటే అది ఏ రూపంలో ఉంది. ఎలా ఉంది దాని ప్రభావం ఎంతమేరకు ఉంది అంటే చాలానే అన్నట్లుగా ఏపీలోని రెండు కీలక పార్టీలు టీడీపీ జనసేన భావిస్తున్నాయి. ఎన్డీయే కీలక భేటీకి పాత మిత్రులు బీజేపీని వీడిపోయిన వారిని కూడా పిలిచిన పెద్దలు టీడీపీని పిలవడంలేదు. అదే సమయంలో పవన్ కి పిలుపు వచ్చింది. ఆయన హాజరవుతూ ఏపీ పొత్తుల గురించి మాట్లాడుతాను అన్నారు. ఇక టీడీపీ అనుకూల మీడియా నుంచి వస్తున్న సమాచారం ఏంటి అంటే పవన్ ఎన్డీయే భేటీలో చాలా విషయాల మీద బీజేపీ పెద్దల నుంచి క్లారిఫికేషన్ తీసుకుంటారు అని అంటున్నారు. ఏపీలో పొత్తులు ఉండాలంటే జగన్ తో బంధాన్ని బీజేపీ వదులుకోవాలని కండిషన్ పెడతారు అని అంటున్నారు. అయితే దానికి బీజేపీ దగ్గర సమాధానం కూడా ఉంటుందని అంటున్నరు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉండే సంబంధాలే ఉన్నయని అంటారు. అలాగైతే ఏపీ ప్రభుత్వం మీద వచ్చిన ఆరొపణల మీద చర్యలు తీసుకోవాలని కోరతారు అని అంటున్నారు. సాక్షాత్తు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఏపీకి వచ్చి వైసీపీ ప్రభుత్వం అవినీతి మయం అని విమర్శించారని మరి దాని మీద చర్యలు ఉండవా అన్నదే జనసేన నుంచి వస్తున్న ప్రశ్న. ఏపీలో పొత్తులు అంటే వైసీపీని దించే పొత్తులుగా ఉండాలన్నది పవన్ మొదటి నుంచి చేస్తున్న వాదన. అదే జరగాలీ అంటే ఏపీలో పెద్ద పార్టీగా ఉన్న టీడీపీని కూడా కలుపుకుని పోతేనే సాధ్యపడుతుంది అని అన్నది ఆయన పాయింట్. కానీ బీజేపీ పెద్దలు చూస్తే ఆ విధంగా లేరు అని అంటున్నారు. ఏపీలో జనసేన టీడీపీ కలసి పోటీ చేయాలన్నది వారికై ఆలోచంగా ఉంది అని అంటున్నారు. అక్కడే పవన్ తో బీజేపీ పెద్దలకు తేడా వస్తోంది అని అంటున్నారు. మరి పవన్ ఒక బ్లూ ప్రింట్ ని కూడా ఈ భేటీకి తీసుకెళ్తున్నారు. ఏపీలో పొత్తులు పండాలీ వైసీపీ దిగాలి అంతా కలసి అధికారంలోకి రావలంటే ఏమి చేయాలో ఆయన చెబుతారు అని అంటున్నారు.

దానికి బీజేపీ నుంచి వచ్చే సమాధానం బట్టే ఎన్డీయే లో జనసేన కొనసాగే విషయం ఆధారపడి ఉంటుంది అని అంటున్నారు. మరి జనసేన బీజేపీ పొత్తులు కొనసాగాలీ అంటే టీడీపీని కూడా కలుపుకుని పోవాలన్న సేనాని ఆలోచనలకు కేంద్ర పెద్దలు ఎంతవరకూ ఆమోదం చెబుతారో చూడాలి.

ఇవన్నీ ఇలా ఉంటే ఢిల్లీ వేదికగా పవన్ ఇక కీలకమైన ప్రకటన చేస్తారు అని అంటున్నాయి టీడీపీ అనుకూల మీడియా వార్తలు. మరి పవన్ ఇచ్చే బిగ్ స్టేట్మెంట్ ఏంటి ఆయన ఏమి కోరుకుంటున్నారు. బీజేపీ వారు ఇచ్చే రోడ్ మ్యాప్ ఏంటి అన్నవన్నీ ఈ భేటీలో తేలిపోతాయని అంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలీ అంటే ఈ మీటింగ్ తరువాత ఏపీ పాలిటిక్స్ లో ఫుల్ క్లారిటీ వస్తుంది అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# సీఎం కేసీఆర్ కుటుంబం పై ఉచ్చు బిగిస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

సంస్థలు పట్టు బిగుస్తున్నాయని చెప్పారు. కేసీఆర్ కుటుంబం మొత్తం జైలుకు పోవడం ఖాయమని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలంగా ఉందన్నారు అర్వింద్. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సీట్లకు గానూ ఏడూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి అన్ని స్థానాల్లో అభ్యర్థులు ఉన్నారని తెలిపారు. అధ్యక్షుడి మార్పు అనేది అధిష్టానం నిర్ణయమన్నారు అర్వింద్. తానూ పసుపు బోర్డు కంటే ఎక్కువే సాధించానని తెలిపారు. చంద్రబాబు చెప్పిందే కాంగ్రెస్ లో అమలు అవుతుందని ఆరోపించారు రేవంత్. కాంగ్రెస్ పార్టీకి దిక్కు లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కాముల పార్టీ, ఇండియన్ నేషనల్ కమిషన్ పార్టీ అని విమర్శించారు. ఆ పార్టీకి కొన్ని సీట్లల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులే లేరన్నారు. కాంగ్రెస్ లో గెలిచిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లోకి వెళ్లకుండా గ్యారంటీ ఇస్తారా అని ప్రశ్నించారు అర్వింద్. బీజేపీ ఎమ్మెల్యేలు ఒక్కరు కూడా బీఆరెస్ లో చేరరన్నారు. సింగిల్ గానే పోటీ చేసి అధికారంలోకి వస్తామని తమకు ఏ పార్టీ బీ టీమ్ కాదని చెప్పారు.

# అమెరికాలో పిడుగుల ధాటికి వేలాది విమానాల నిలిపివేత

- మొదటి పేజి తరువాయి

అత్యధికంగా సంభవించే దేశమైన అమెరికాలో ఇప్పుడు పిడుగులు బీభత్సం సృష్టిస్తున్నాయి. తాజాగా, పిడుగుల ధాటికి అమెరికాలో వేలాది విమానాలు నిలిపివేశారు. 2,600 విమానాలు రద్దు కాగా, మరో 8 వేల విమాన సర్వీసులను రీషెడ్యూల్ చేశారు.

అమెరికా ఈశాన్య రాష్ట్రాల్లో పిడుగుల ప్రభావం అధికంగా ఉంది. ఈశాన్య ప్రాంతంలోనే 1,320 విమానాలు నిలిపివేశారు. దాంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విమానాలు ఆలస్యంగా నడుస్తుండడంతో విమానాశ్రయాల్లోనే పడిగాపులు కాస్తున్నారు.

కాగా, ఈశాన్య అమెరికా రాష్ట్రాలకు జాతీయ వాతావరణ సంస్థ భారీ వర్ష సూచన చేసింది. భారీ వర్షాలతో ఆకస్మికంగా వరదలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. అదే సమయంలో, మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో టోర్నడోల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. మరికొన్ని రోజుల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని తెలిపింది.

# దేశంలో ఐదేళ్లలో గణనీయంగా తగ్గిన పేదరికం

- మొదటి పేజి తరువాయి

24.85 శాతం ఉండగా, 2019-21 నాటికి 14.96 శాతానికి పడిపోయినట్లు వెల్లడించింది. పట్టణ ప్రాంతాల్లో 8.65 శాతం నుండి 5.27 శాతానికి, గ్రామీణ ప్రాంతాల్లో 32.59 శాతం నుండి 19.28 శాతానికి తగ్గినట్లు తెలిపింది. పేదరికం తీవ్రత 47 శాతం నుండి 44 శాతానికి తగ్గినట్లు వెల్లడించింది.

# బెంగళూరులో ముగిసిన విపక్ష నేతల సమావేశం...

- మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ మాజీ చీఫ్ రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, బీహార్ సీఎం నితీశ్ కుమార్, ఝూర?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరెన్, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, ఉత్తరప్రదేశ్ విపక్ష నేత అఖిలేశ్ యాదవ్, బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్, జమ్మూ కశ్మీర్ మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కాగా, సమావేశ అజెండాకు ఉన్న ప్రాధాన్యత నేపథ్యంలో, విపక్ష నేతలు రేపు మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. రేపటి సమావేశానికి శరద్ పవార్ కూడా హాజరవుతారని ఎన్సీపీ వర్గాలు వెల్లడించాయి.

# ఎన్డీయే సమావేశానికి 38 పార్టీలు!

ఢిల్లీలో మంగళవారం జరిగనున్న నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీయే) సమావేశానికి 38 పార్టీలు హాజరవుతున్నాయని, ఇది తమ కూటమి మెగా ప్రదర్శన అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సోమవారం తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని ఎదుర్కోవడానికి బెంగళూరులో 26 ప్రతిపక్ష పార్టీలు సమావేశమైన నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. 2024లో ప్రధాని నరేంద్రమోదీ తమకు మరోసారి సవాల్‌గా మారనున్నారనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ సహా విపక్షాలు ఏకమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో బీజేపీ కూడా ఎన్డీయే కూటమి సమావేశానికి పిలుపునిచ్చి.. ఎన్నికలకు సమరశంఖాన్ని పూరిస్తున్నాయి. ఎన్డీఏ పరిధి గత కొన్నాళ్లుగా పెరుగుతూ వస్తోందని జేపీ నడ్డా అన్నారు. గత తొమ్మిదేళ్లుగా ఎంతోమంది ప్రశంసలు అందుకున్న ప్రధాని మోదీ బలమైన నాయకత్వాన్ని అందరం చూశామని చెప్పారు. మోదీ ప్రభుత్వ పథకాలు, విధానాల సానుకూల ప్రభావం కారణంగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ఉత్సాహంగా ఉన్నట్లు తెలిపారు. ఎన్డీయే కూటమిని దేశానికి సేవ చేసేందుకు, బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన ఆదర్శ కూటమిగా అభివర్ణించారు. యూపీఏకు నాయకుడే కాదని, బలమైన నిర్ణయాలు తీసుకునే శక్తీ లేదన్నారు. ప్రతిపక్షాల కూటమి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఏర్పడిందన్నారు. ఎన్డీయే నుండి వెళ్లిన వారు కూడా తిరిగి వస్తున్నారన్నారు. తమ పాలనలో అవినీతిని ఏమాత్రం ఉపేక్షించలేదని, కరోనాను కట్టడి చేయడంలో మోదీ ప్రభుత్వం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇప్పటి వరకు రూ.28 లక్షలకోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోకి బదలీచేసినట్లు చెప్పారు. ఎన్డీయే కూటమి సమావేశానికి తెలుగు రాష్ట్రాల నుండి జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు ఆహ్వానం అందింది. ఈ సమావేశానికి జనసేనాని హాజరవుతారని పార్టీ వెల్లడించింది. ఎన్డీయేలోకి ఇటీవల కొత్త పార్టీలు వస్తున్నట్లు ప్రకటించాయి. యూపీకి చెందిన సుహల్దేవ్ భారతీయ సమాజ్ పార్టీ అధినేత ఓపీ రాజ్‌భర్ ఇటీవల ఎన్డీయేలో చేరనున్నట్లు ఇటీవల ప్రకటించారు. బీహార్ కు చెందిన ఓబీసీ నాయకుడు చిరాగ్ పాశ్వాన్ ను కూడా ఈ సమావేశానికి ఆహ్వానించారు.

# అమిత్ షా చూస్తుండగా రూ. 2,300 కోట్ల డ్రగ్స్ ధ్వంసం

దేశ వ్యాప్తంగా ఈరోజు రూ. 2,300 కోట్ల విలువైన డ్రగ్స్ ను ధ్వంసం చేశారు. అన్ని రాష్ట్రాల్లోని యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్సులను సమన్వయం చేస్తూ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో మాదకద్రవ్యాలను ధ్వంసం చేసింది. ఈ కార్యక్రమాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వర్చువల్ గా వీక్షించారు. 'డ్రగ్స్ అక్రమ రవాణా.. జాతీయ భద్రత' పేరుతో ఈరోజు కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమిత్ షా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎక్సర్ సైజ్ లో భాగంగా 1,44,000 కిలోల మాదకద్రవ్యాలను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర హెూంశాఖ ప్రతినిధి మాట్లాడుతూ... ఎన్సీబీ హైదరాబాద్ యూనిట్ 6,590 కేజీల డ్రగ్స్ ను సీజ్ చేసిందని ఇండోర్ యూనిట్ లో 822 కేజీలు, జమ్మూకశ్మీర్ యూనిట్ లో 4,069, గుజరాత్ యూనిట్ లో 2,458, హర్యానా యూనిట్ లో 4,069 కేజీలు ధ్వంసం చేసినట్టు తెలిపారు. మధ్య ప్రదేశ్ లో అత్యధికంగా 1,03,884 కేజీలను ధ్వంసం చేసినట్లు వెల్లడించారు.

# మోదీ అంత బలవంతుడేమీ కాదు

హైదరాబాద్ : ప్రధాని నరేంద్ర మోదీ అంత బలవంతుడేమీ కాదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. అంత బలమే ఉంటే, విపక్షాలను ఒంటి చేత్తో ఎదుర్కొనే దమ్ము ఉంటే ఎన్డీయే సమావేశానికి 30 పార్టీలను ఎందుకు పిలిచారని ప్రశ్నించారు. విపక్షాలు ఏకతాటిపైకి వస్తుండటంతో మోదీ బెంబేలెత్తుతున్నారని... అందుకే పార్టీలను చీలుస్తూ, చీలిక వర్గాలను పోగు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్డీయే సమావేశానికి వస్తున్న పార్టీల పేర్లు చెప్పమనండి అని సవాల్ విసిరారు. ఆ పార్టీలకు ఎన్నికల కమిషన్ రిజిస్ట్రేషన్ ఉందా? అని ప్రశ్నించారు. దేశం కంటే ఏ ఒక్క వ్యక్తి కూడా ఎక్కువ కాదని అన్నారు.

# వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే మా లక్ష్యం..

- మొదటి పేజి తరువాయి

ఓడించడమే తమ లక్ష్యమని అన్నారు. సోమవారం బెంగళూరులో జరగనున్న విపక్షాల సమావేశానికి వెళ్లే ముందు చెన్నయ్ ఎయిర్ పోర్టులో ఆయన మీడియాతో మాట్లాడారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు దేశంలోని ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఏకమవుతున్నాయని అన్నారు. అంతకు ముందు బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన విపక్షాల మొదటి మీటింగ్ లోనే బెంగళూరులో రెండో సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎప్పుడో 13 ఏళ్ల కిందట నమోదైన తప్పుడు కేసులో తమిళనాడు ఉన్నత విద్యాశాఖ మంత్రి కె.పొన్ముడి నివాసం ఇంటిపై ఈడీ దాడులు చేయడం కక్షపూరిత చర్య అని ఆయన అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ వంటి దర్యాప్తు సంస్థలతో దేశంలోని విపక్ష పార్టీల నాయకులపై దాడులు చేయిస్తోందని మండిపడ్డారు. కాగా బెంగళూరులో జరగనున్న విపక్షాల మీటింగ్ లో కాంగ్రెస్ తో పాటు టీఎంసీ, ఆప్, డీఎంకే, ఎన్సీపీ, ఎస్పీతో పాటు దాదాపు 24 పార్టీల నాయకులు హాజరుకానున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, సోనియా, రాహుల్ గాంధీ, బీహార్ సీఎం నితీశ్ కుమార్, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, శరద్ పవార్, కేజ్రీవాల్, మమతాబెనర్జీ, హేమంత్ సొరెన్ తదితరులు హాజరుకానున్నారు.

# జైపూర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ లో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం..






**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ పరిధిలోని జైపూర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిలుగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ టూరిజం చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడుతాయని జైపూర్ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా కాలనీలో అసాంఘిక కార్యకలాపాల నివారణకు, మహిళల రక్షణకు సీసీ కెమెరాలు రక్షణ ఇస్తుందన్నారు. పాలని వాసులంతా కలసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనంతుల రాజు రెడ్డి డివిజన్ బారాస అధ్యక్షుడు చిరంజీవి, మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి, రామకృష్ణారెడ్డి, జంగయ్య, రవి, రమేష్, శిల్పారెడ్డి, శంకర్, వెంకటరమణ, శ్రీనివాస్, వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ గణాదర్, అధ్యక్షులు శ్యామల యాదగిరి, కుమార్, రాహుల్, యాదిలాల్, కటకం నరసింహారావు, శిల్ప,సహమల రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కురివి మండలంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటన.



**దోర్నకల్ జులై 17, శుభ తెలంగాణ :** కురివి మండలంలోని నల్లెళ్ళ ,తాట్య తండా,బంచరాయ్ తండా , కొత్తూరు (జి)గ్రామాలలో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో ఉన్నాయని, తండాలను,గూడాలను గ్రామపంచాయతీ చేసిన ఘనత సీఎం కేసీఆర్ దే అని ఆయన అన్నారు. ప్రతి గ్రామాలలో మూడు లక్షల అయంతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నెల రోజుల్లో ఇస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే రెడ్యా నాయక్. గ్రామ గ్రామాలను అభివృద్ధి చేస్తున్న ఘనత బిఆర్ఎస్ పార్టీ దే అని కాబట్టి గ్రామాలలో ఓటు అడిగే హక్కు మాకే ఉందని ఆయన అన్నారు. మరోసారి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని, రాజకీయాల్లో వచ్చింది సంపాదన కోసం కాదు ప్రజల సేవ చేయడానికి అని అన్నారు. నేను చేసే ప్రజాసేవాళ్లను గుర్తించి నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుగులోత్ పద్మావతి రవి నాయక్, మండల అధ్యక్షుడు తోట లాలయ్య, జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, సొసైటీ చైర్మన్లు గార్లపాటి వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ముండ్ల రమేష్, గ్రామ అధ్యక్షుడు గార్లపాటి భరత్ బాబు, బిఆర్ఎస్ యువ నాయకులు గూగులోత్ రవి నాయక్, మాజీ ఎంపీపీ రామచంద్రయ్య, వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీ బోజ్యా నాయక్,ఎంపీటీసీలు, పెద్ద వెంకన్న, మండల యూత్ అధ్యక్షుడు బానోతు రమేష్, , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆషాడ దుర్గామాత పండగ వన భోజనాలు..



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రంలోని బుడగ జంగం కాలని వాసులందరూ ప్రతి యేటా ఆషాడమాసం లో అడవి తల్లికి దుర్గమ్మ తల్లికి దర్శించుకుని నైవేద్యాలు సమర్పించి పస్క పండగ ఘనంగా నిర్వహిస్తారు. వారి ఆహ్వానం మేరకు పస్క పండగకు హాజరై దుర్గామాతను బీజేపీ పిట్లం మండల నాయకులు దర్శించుకున్నారు. వారికి ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసి ఉపాధ్యక్షులు అశోక్ రాజ్ గారు , కృష్ణా రెడ్డి గారు ,వెంకటేష్ గారు ,శ్రీనివాస్ గౌడ్ గారు
విభూతి సాయిలు గారు, బిక్షపతి,కప్పరి యేసు,పాపయ్య,ప్రసాద్ తదితరులు.

# లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ సంస్థ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా ఐతనబోయిన రామారావు ...

**హైదరాబాద్, జులై 17, (శుభ తెలంగాణ)**సోషల్ జస్టిస్ భవన్ లో సోమవారం లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ సంస్థ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా హై కోర్ట్ అడ్వకేట్ ఐతనబోయిన రామారావు ను నియమించిన సంస్థ ప్రెసిడెంట్ నాగుల శ్రీనివాస్ యాదవ్. ఈ సందర్భంగా నాగుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అంతర్జాతీయ న్యాయ దినోత్సవం పురస్కరించుకొని న్యాయవాదుల యొక్క పాత్ర సమాజంలో ఏ రకంగా ఉపయోగపడుతుందో పేర్కొన్నారు ప్రజలకు న్యాయ పరమైన సలహాలు, సూచనలు, చట్టాలపై అవగాహన అలాగే వారుకి ఉండేటువంటి హక్కులను తెలిపి వారికి న్యాయం అందే విధంగా వారి పక్షాన ఉండి పోరాడి న్యాయం చేకూరే విధంగా కృషి చేస్తారని తెలిపారు. అలాగే ఐతనబోయిన రామారావు ఇద్దరు కుమారుల లో ఒకరు హై కోర్ట్ అడ్వకేట్ మరియు ఇంకొకరు ఎల్ ఎల్ బీ ఫైనల్ ఇయర్ చెస్తుండటం తో రామారావు ని నాగుల శ్రీనివాస్ అభినందించడం జరిగింది. అనంతరం అలాగే సంస్థ సభ్యులు నాగుల శ్రీనివాస్ యాదవ్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం ఐతనబోయిన రామారావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హై కోర్ట్ అడ్వకేట్ రత్నం సుదర్శన్ నేత,బోయాహక్కుల పోరాట సమితి అధ్యక్షుడు



మీనగ గోపి బోయ,షేర్ పల్లీ నాగేశ్వర రావు,ట్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల ఆత్మీయ సమ్మేళనం




- యాదవుల సత్తా చాటుదాం
- రాజకీయ ఎదుగుదలతోనే యాదవుల అభివృద్ధి

**శుభ తెలంగాణ జులై 17(మందమర్రి:**మందమర్రి పట్టణంలోని ఇందు గార్డెన్లో ఆదివారం నిర్వహించిన మంచిర్యాల జిల్లా యాదవుల ఆత్మీయ సమ్మేళన సభకు ముఖ్యఅతి దిగా యాదవ సంఘం జాతీయ అధ్యక్షురాలు ప్రముఖ సినీనటి కరాటే కళ్యాణి హాజరై ముందుగా శ్రీకృష్ణ రాధా చిత్రపటానికి పూలమాలవేసి పూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యాదవులకు గొర్రెలు కాదని పదవులు ముఖ్యమని పేర్కొన్నారు. అలాగే పనిచేస్తున్నటువంటి నాయకులు ఈసారి జరిగే



సార్వత్రిక ఎన్నికల్లో పదవుల కోసం ప్రయత్నాలు చేయాలన్నారు. యాదవులు ఐకమత్యంగా లేకపోవడం మూలంగానే రాజకీయ ఎదుగుదలకు నోచుకోవడం లేదన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు యాదవులకు సీట్లు కేటాయించాలని ఆమె కోరారు. మంచిర్యాల జిల్లాలో యాదవ సంఘం అభివృద్ధి కోసం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. సంఘం చేపట్టే ఇలాంటి కార్యక్రమాలకైనా తన చేయూతను అందిస్తానని అన్నారు. ఈ ఆత్మీయ సమయానికి రావడం అదృష్టంగా భావిస్తున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దేవరకొండ నియోజకవర్గానికి అభివృద్ధి ఎక్కడరవి నాయక్



**శుభ తెలంగాణ :** చింతపల్లి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే మన నిధులు మనకు వస్తాయని మన ఉద్యోగాలు మనకు వస్తాయని మన జీవితాలు బాగుపడతాయని తెచ్చిన తెలంగాణలో కుటుంబ పాలన మాత్రమే అభివృద్ధి చెందుతుంది కానీ వెనుకబడిన నియోజవర్గాలు మాత్రం ఇంకా ఆశలతో ఎదురు చూస్తున్నాయి అభివృద్ధి అంటే సిద్దిపేట్ గజ్వేల్ నిర్మల్ సిరిసిల్ల నియోజకవర్గాలు మాత్రమే అభివృద్ధి చెందుతుంది కానీ అభివృద్ధిలో భాగం మేము కూడా కావాలని నల్గొండ జిల్లాలోని నియోజకవర్గాల ప్రజలు ఎదురుచూస్తున్నారు మునుగోడు నకిరేకల్ దేవరకొండ నియోజవర్గాల ప్రజలు ఎదురుచూస్తున్నారు..

దేవరకొండ నియోజకవర్గం ప్రజలు శాతం దాదాపు 5 లక్షల మంది ఉన్నారు మరి దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి ఎందుకు చేస్తలేరు

# జిపి కార్మికులు లేక గ్రామాలు వేళవేళ, రోడ్లు కంపు.

గుండెంగా సర్పంచ్ రవిసింగ్ రాథోడ్. భాస్కర్ నాయక్.




**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**గూడూరు మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీ సిబ్బంది గత 12 రోజుల నుండి గూడూరు మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు మద్దతుగా సోమవారం నాడు గుండెగా సర్పంచ్ రవి సింగ్ రాథోడ్ మరియు బీజేవైఎం అధికార ప్రతినిధి భాస్కర్ నాయక్ పాల్గొని వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది లేక గ్రామాలన్నీ వేలవేల బోతున్నాయని వారు ఉంటేనే గ్రామాలు, మండలాలు, పట్టణాలు,గాని జిల్లాలు గాని ఆరోగ్యంగా సస్యశ్యామలంగా ఉంటాయని ఇప్పుడు అట్లా లేదని వారి డిమాండ్స్ ను నెరవేర్చుకునే విధంగా సమ్మె చేపడుతున్నారని ఈ వర్షాకాల ప్రభావంతో కాలువలు రోడ్లు మురికిమయమై, కంపు కొడుతున్నాయని ఇకనైనా తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వారి డిమాండ్స్ ను నెరవేర్చాలని వారు ఈ నిరోధిక సమ్మెలో మాట్లాడారు. ఈ సమ్మెకు మద్దతుగా బిజెపి ప్రభుత్వం ఎప్పటికీ అనుకూలంగా ఉంటుందని గ్రామపంచాయతీ సిబ్బందికి హామీ ఇవ్వడం జరిగింది. గ్రామ పంచాయతీ సిబ్బంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చెందడానికి ముఖ్యకారకులు కావడంతో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో అవార్డులను ఇచ్చింది. ఈ అవార్డులకు కారకులైన కార్మికుల కనీస డిమాండ్లను నెరవేర్చకపోవడం అనేది బాధాకర విషయం అని సర్పంచ్ రవి సింగ్ రాథోడ్ అన్నారు.

# అల్లాదుర్గంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి.

**శుభ తెలంగాణ :** అల్లాదుర్గం. అల్లాదుర్గం మండలంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తే పరిపాలన పరంగా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు. కంచరి బ్రహ్మం. జేఏసీ నాయకులు కాల రాములు. బలరాం లు అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పటికే అల్లాదుర్గం కేంద్రంగా సబ్ డివిజన్ కార్యాలయాలు కొనసాగుతున్నాయని. తెలంగాణ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం ప్రజల మెరుగైన పాలన కోసం. సబ్ డివిజన్ .మండలాలు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని .దీంతో 60 కిలోమీటర్లు సుదూర దూరంలో ఉన్న మెదక్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని. సబ్ డివిజన్ కేంద్రాల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరిగి పరిపాలన సౌలభ్యం మెరుగైందన్నారు నాలుగు మండలాల ప్రజల కోసం సిఐ. పిఆర్. ఐసిడిఎస్. నీటిపారుదల కార్యాలయాలు కొనసాగుతున్నాయని. అంతేకాకుండా సబ్ కోర్ట్. మంజురాయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని. రెవెన్యూ డివిజన్ చేస్తే చుట్టూ ప్రక్కల ప్రాంతాలైన రేగోడు. పెద్ద శంకరంపేట్. టేక్మాల్ మండలాల ప్రజలకు సమాన దూరంలో ఉండడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు వ్యయా ప్రయాసలు తగ్గి పరిపాల సులభతరం అవుతుందన్నారు. రెవెన్యూ డివిజన్ పనుల కోసం ఆర్డిఓ



కార్యాలయం మెదక్ వెళ్లాలంటే ఈ ప్రాంత ప్రజలు వ్యయ ప్రయాసలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. మిగతా నియోజకవర్గాల్లో రెవెన్యూ డివిజన్లు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని ఈ ప్రాంత ప్రజల కోసం .స్థానిక ఎమ్మెల్యే క్రాంతి కిరణ్. మంత్రి హరీష్ రావు. ముఖ్యమంత్రి కేసీఆర్ లు వెంటనే ప్రజలపై దయ తలచి రెవెన్యూ డివిజన్ ప్రకటించాలని కోరారు.. ప్రజా ప్రతినిధులు ఏకతాటిపై ఉండి అల్లాదుర్గంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని. వెంటనే ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో నాయకులు రవి. సాయిలు. బేతయ్య. బాలయ్య. రషీద్. సాయిలు తదితరులు ఉన్నారు.

# పాలకుర్తిలో డ్రైవింగ్ లైసెన్స్ మేళా




**శుభ తెలంగాణ :**పాలకుర్తి నియోజకవర్గంలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న ఎర్రబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో పాలకుర్తిలో డ్రైవింగ్ లైసెన్స్ మేళా ను నిర్వహిస్తున్నారు. ఈ మేళాను సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ గు శాఖ, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖ మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ, ఈ రోజు (జులై 17) నుండి జులై 31వ తేదీ వరకు 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలన్న లక్ష్యంతోనే ఈ మేళాను నిర్వహిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా అందరూ నడుచుకోవాలని మంత్రి సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపటం నేరమన్నారు. అందుకే తాముఈ మేళాను నిర్వహిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

- ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో
- పాలకుర్తిలో డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి.దయాకర్ రావు

పాలకుర్తి లోని పార్టీ కార్యాలయంలో అప్లికేషన్స్ తీసుకుంటారని, దరఖాస్తుతోపాటు 1) ఆధార్ కార్డు. 2) పాన్ కార్డు. 3) టెన్త్ సర్టిఫికెట్. 4)రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలు తీసుకుని రావాలని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని, దరఖాస్తులు మాత్రం పాలకుర్తిలోనే ఇవ్వాలని మంత్రి సూచించారు.

# 'సంక్షేమ' సారథి సీఎం జగన్-బుర్ర



**శుభ తెలంగాణ :కనిగిరి జూలై17:** రాష్ట్రంలో సంక్షేమ పథకాల సారథిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిత్యం పని చేస్తున్నారని ఎమ్మెల్యే బుర్ర మధుసూధన్ యాదవ్ చెప్పారు. సోమవారం పామూరు మండలంలోని బోధ వాడ గ్రామం లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బుర్ర ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నుంచి నాలుగేళ్లలో పొందిన లబ్ధిని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. బుర్ర మాట్లాడుతూ సచివాలయ పరిధిలో అభివృద్ధి పనులకు సీఎం జగన్ రూ.20లక్షలు కేటాయించారన్నారు. బోధవాడ గ్రామాల ప్రజలకు గత ప్రభుత్వాల్లో జరగని అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అలాగే అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటిసి,సచివాలయం కన్వీనర్,మండల కన్వీనర్,గృహ సారథులు, ఎంపిడిఓ,మండల అధికారులు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫేస్ బుక్ లో తను మరణించినట్లు పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేసిన టిడిపి నాయకుడు అబ్దుల్లా బాషా



**(చిలకలూరిపేట) శుభ తెలంగాణ:** చిలకలూరిపేట సోషల్ మీడియాలో తన ఫోటో పెట్టి మరణించినట్లు పోస్టులు పెట్టిన చిలకలూరిపేట రాజకీయాలు అనే ఫేస్ బుక్ పేజి ఐడి నిర్వహుకడిపై పట్టణంలోని 19వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు షేక్ అబ్దుల్లా భాష సోమవారం నాడు అర్బన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.వారు తెలిపిన వివరాల ప్రకారం చిలకలూరిపేట రాజకీయాలు అనే ఫేస్బుక్ పేజీ స్థానిక వైసిపి సోషల్ మీడియా ఐటి విభాగం వారికి అనుబంధంగా నిర్వహిస్తున్నారని
ఈ ఫేస్ బుక్ పేజీలో ఆదివారం తెల్లవారు జామున బోయపాలేం వద్ద జరిగిన రోడ్డు యాక్సిడెంట్ లో తను చనిపోయినట్లు
చిలకలూరిపేట రాజకీయాలు అనే ఫేస్ బుక్ నిర్వహుకుడు తన ఫోటో పెట్టీ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశాడని.దీనిపై కుటుంబ సభ్యులు.
స్నేహితులు ఇరుగు పొరుగు వారు ఆందోళన చెంది మానసిక క్షోభకు గురి అయ్యారని.పార్టీలోని తన మిత్రులు ఫేస్ బుక్ పేజీలో ఎందుకు అలా పెట్టవలసి వచ్చిందని కామెంట్ పెట్టడంతో పెట్టిన ప్రతి వక్కరిని పైశాచికంగా చేత్తో రాయలేని భాషలో నోటి తో చెప్పలేని విధంగా ఇంట్లో ఉండే మహిళల గురించి అనుచితమైన వ్యాఖ్యలు చేస్తూ తనకు తాను నేను సైకొనని .ఇష్టారీతిన ఫేస్ బుక్ లో కామెంట్ లు పోస్టు చేస్తున్న చిలకలూరపేట రాజకీయాలు ఫేస్ బుక్ నిర్వహుకుడిపై కటినచర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు చేశారు.అదే విధంగా చిలకలురిపేట రాజకీయాలు ఫేస్ బుక్ ఎవరిదో తనకు తెలుసునని పూర్తి ఆధారాలు ఉన్నాయని దామిసెట్టి రామ కోటేశ్వరరావు అనే పేరుతో ఉన్న ఫేస్ బుక్ లో కామెంట్ పెట్టారని ఫిర్యాదులో తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్ టిడిపి నాయకులు జంగా వినాయక రావు. నియోజవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాష. పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ నాయకులు ఎస్ఎం కమల్ భాష. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దుమాల రవి. తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ అజరుద్దీన్. మాజీ కౌన్సిలర్ అబ్దుల్ రజాక్ . నాదెళ్ల మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వజ్జా సింగయ్య తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు ఖాజా మొహిద్దిన్ .నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు పిల్లి కోటేశ్వరరావు. టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు షేక్ జాకీర్ హుస్సేన్. బాలాజీ సింగ్. వంకాయలపాడు జానీ తదితరులు పాల్గొన్నారు

## జనసేన నాయకులు ఆర్థిక సాయం గణపవరం గ్రామంలో



**శుభ తెలంగాణ (చిలకలూరిపేట) జూలై 18:**గణపవరం గ్రామంలో పిల్లి రాజేష్ అనే యువకుడు గత నెల రోజులు నుండి అనారోగ్య కారణంగా బాధపడుతున్నటువంటి సమయంలో వారికి అండగా నిలబడి చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఆముదాల లీలా కిషోర్ గారి ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 10000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గురోతి అయ్యప్పస్వామి మరియు వెంకటస్వామి, షేక్ జానీ భాష షేక్ కరీముల్లా ప్రకాష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్లు చిలకలూరిపేట జనసేన పార్టీ.

## రోజూ తృణధాన్య ఆహారం, పొందగలము ఆరోగ్యం, ఐశ్వర్యం. - ధనిశెట్టి



● ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిలెట్స్ 2023

**శుభ తెలంగాణ ప్రకాశం జిల్లా జూలై17:**తృణ (చిరు) ధాన్యాల ఉత్పత్తితో రైతులకు ఆర్థిక ఆత్మనిర్భరత్వం కలిగించడానికి, తృణధాన్యాల ఉపయోగంతో దృఢమైన భారతావని ఏర్పడాలని ఉద్దేశంతో భారత ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోడీ ఈ 2023వ సంవత్సరం ను తృణధాన్యాల సంవత్సరంగా నామకరణం చేయాలని ఐక్యరాజ్యసమితికి సూచన చేయగా వారు మార్చి నెలలో జరిగిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ అంతర్జాతీయ వేదికపై ఈ సంవత్సరాన్ని ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్ 2023 గా నామకరణం చేశారని భారతీయ జనతా పార్టీ మీడియా ప్రకాశం జిల్లా ఇంచార్జ్ దనిశెట్టి రామునాయుడు తెలిపారు.
ప్రధాని మోదీ ఆదేశానుసారం తృణధాన్యాలు పండించే రైతులకు ఆర్థిక భరోసా, ఆత్మనిర్భరం కలిగించడానికి ప్రతి ఒక్కరూ తృణధాన్యాలు ప్రతిరోజు కనీసం ఒక ప్లేట్ తీసుకోవాలని, అంతే కాకుండా తృణధాన్యాలు తీసుకోవడం వలన శారీరక దారుఢ్యం కొరకు అవసరమైన విటమిన్స్, మినరల్స్, ప్రోటీన్స్, పీచు పదార్థాలు విరివిగా లభిస్తాయని తద్వారా భారతదేశ యువత బలియంగా రూపొందడానికి, మధుమేహ వ్యాధి రాకుండా ఉపయోగపడుతుందని ప్రధాని వారి మన్ కీ బాత్ లో తెలిపారని ఈ సందర్భంగా ధనిశెట్టి రామునాయుడు తెలిపారు.
ఈ మేరకు స్థానిక జిల్లా కలెక్టరేట్ ప్రకాశం భవనం వద్ద గల మిల్లెట్స్ అల్పాహారశాల వద్ద స్థానిక వీధి వ్యాపారులు, మోటార్ మెకానిక్ లు, దర్జీలు, వీధి వస్త్రవ్యాపారులు నక్క మహేష్, తెనాలి రామకృష్ణ, సెల్వరాజ్, పాపిశెట్టి సురేష్ బాబు, వంశీ తదితరులతో మిల్లెట్స్ ఆహారం స్వీకరించారు.

## అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు



**పేదల సంక్షేమం ఆలోచిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ**
**సీఎం జగన్‌కు ప్రజాదరణ పెరుగుతుండడంతోనే కుట్రలు**
**వాలంటీర్లపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు బాధాకరం**
**డైలాగులు, పంచ్‌లు కాదు.. సంక్షేమంపై నీకు చిత్తశుద్ధి ఉందా?**
**టీడీపీ హయాంలో ఇన్ని సంక్షేమ పథకాలు ఎందుకివ్వలేదు?**
**కనిగిరి శాసన సభ్యులు బుర్ర మధుసూధన్ యాదవ్**

**శుభ తెలంగాణ కనిగిరి జూలై 17 :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని కనిగిరి శాసన సభ్యులు బుర్ర మధుసూధన్ యాదవ్ తెలిపారు. పేదలకు మంచి చేయాలని ఆలోచిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. సోమవారం కనిగిరి మండలం పోనుగొడు సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుర్ర మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచాయని.. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి అందించని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలను జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని చెప్పారు. పిల్లల ఉజ్వల భవిష్యత్ గురించి ఆలోచిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదని చెప్పారు. నాలుగేళ్లలో ఏకంగా రూ. 3 లక్షల కోట్లను సంక్షేమం కోసం వెచ్చించామని తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులూ చేస్తున్నామన్నారు. విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజలకు 11 రకాల సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. అర్హత ఉండి ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే సాంకేతిక సమస్యలను తొలగించి న్యాయం జరిగేలా చేస్తున్నామని అన్నారు. సీఎం జగన్‌కు ప్రజల్లో ఆదరణ పెరుగుతుండడంతో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. సేవకు మారుపేరుగా నిలుస్తున్న వాలంటీర్లను కించపరుస్తూ పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. టీడీపీ అధికారంలో ఉండగా ఇప్పుడు అందిస్తున్నన్ని సంక్షేమ పథకాలు ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం అంటూ పవన్ కళ్యాణ్ డైలాగులు, పంచ్‌లు వేస్తున్నారని.. ఆయనకు ప్రజల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జగన్‌కు ప్రజల్లో ఉన్న ఆదరణ తగ్గించలేరని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిహెచ్ తిమ్మయ్య , కనిగిరి మండలం వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి , ఎంపీడివో మల్లికార్జున , మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ , పట్టణ అధ్యక్షులు సానికొమ్ము రంగ నాయుకులు రెడ్డి , మండల అధ్యక్షులు సంగు సుబ్బారెడ్డి , పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి , మండల సేవాదళ్ శ్రీహరి రెడ్డి , పునుగోడు గ్రామ ఉప సర్పంచ్ అల్లాటపల్లి వెంకట రెడ్డి , పునుగోడు గ్రామ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు అల్లాటిపల్లి కొండారెడ్డి , సచివాలయం కన్వీనర్ గంగరాజు యాదవ్ , మాజీ సర్పంచ్ తాళ్లపల్లి నారాయణ , ఎంపిడిఓ, సచివాలయం సిబ్బంది, గృహ సార్థులు, వాలంటిర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం.

**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని మద్దెలచెరువు గ్రామానికి చెందిన ఉపాసి నరహరి48 అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి వివరాల్లోకి వెళితే పొలం పనులు ముగించుకొని ఇంటికి కాలినడకన వస్తుండగా మద్దెల చెరువు గ్రామ సమీపంలో వెనుక నుండి ద్విచక్ర వాహనంపై వచ్చి ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడు తన అత్తగారిల్లు అయిన మద్నూర్ మండలంలోని ధన్నూర్ గ్రామంలో ఉండేవాడని ఇటీవల వారి భార్య తో గొడవపడి రెండు మాసాల కిందట తన స్వగ్రామం మద్దెల చెరువు వచ్చి తన అన్న దగ్గర ఉంటున్నాడని వారి స్థానికులు తెలిపారు. మృతదేవాన్ని బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.మృతునికి భార్య కుమారుడు ఉన్నారు. సంఘటన స్థలానికి ఏఎస్ఐ లింబాద్రి చేరుకొని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## చిత్రలేఖన పోటీలు

● కార్గిల్ విజయ్ దివాస్
● తెలంగాణ రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీలు
● టి ఆర్ ఎం ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి




**శుభ తెలంగాణ :**జనగామకార్గిల్ విజయ దివాస్ పై విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు తెలంగాణ రాష్ట్రస్థాయిలో నిర్వహించి నగదు పారితోషికం బహుమతిగా అందజేసి ప్రశంస పత్రం ఇస్తామని తెలంగాణ రాష్ట్ర మాజీ సైనిక సమాఖ్య (టిఆర్ఎంఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి తెలిపారు. సోమవారం జనగామలో జరిగిన మాజీ సైనిక సమాఖ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ నేనే సైనికుడి నైతే అనే అంశంపై 20 నుండి 25 సంవత్సరాల వయసు కలవారు, దేశ రక్షణలో సైనికుని పాత్ర అనే అంశంపై 15 నుండి 19 సంవత్సరాల నిండిన వారు, కార్గిల్ యుద్ధం అనే అంశంపై 10 నుండి 14 సంవత్సరాల వయసులో ఉన్నవారు,జై జవాన్ జైకిసాన్ అనే అంశంపై 5 నుండి 9 సంవత్సరాల వయసు గలవారు చిత్రలేఖనంలో పోటీలలో పాల్గొనవచ్చని అన్నారు.
చిత్రలేఖనం పోటీలో పాల్గొని వేసిన చిత్రాలపై విద్యార్థిని విద్యార్థులు తమ తమ కాలేజీ,స్కూల్ ప్రిన్సిపల్,ప్రధానోపాధ్యాయుల సంతకం చేసి స్కూల్ స్టాంపు విధిగా వేయించాలన్నారు. అలాగే డెట్ ఆఫ్ బర్త్ జిరాక్స్ ప్రతిపై కూడా ప్రిన్సిపల్,ప్రధానోపాధ్యాయుల తప్పనిసరిగా సంతకం చేసి, డ్రాయింగ్ సీట్ పై వేసే చిత్రాలుకు జత చేసి పంపాలన్నారు. బిట్ల సంపత్ నేత కేరాఫ్ ,సంపత్ రెడ్డి రెడ్డి సంఘం,కడిపికొండ,హన్మకొండ జిల్లా పేర ఈనెల 22వరకు పోస్ట్ లో పంపాలని కొరారు. ఎలాంటి సమాచారం కావాలన్న ఈనంబర్ 8328045552 కు సంప్రదింపవచ్చునని వివరించారు. ఎంపిక చేసిన చిత్రాలలో మొదటి బహుమతిగా 3 వేలు, ద్వితీయ బహుమతిగా 2వేలు నగదు పారితోషికం ఇస్తామని, 50 వరకు ఉత్తమ చిత్రలేఖనాలకు ప్రశంసపత్రాలు ఇస్తామన్నారు. ఈనెల 26న హన్మకొండలో జరిగే కార్యక్రమంలో బహుమతి ప్రధానం ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలిగినవారు పాల్గొని ప్రతిభను కనబర్చాలని డాక్టర్ బిక్షపతి కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు చిర్ర రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి దరిపెల్లి అరవిందచార్యులు సంఘ ఉపాధ్యక్షుడు సయ్యద్ యూసుప్, రాష్ట్ర సైనిక్ బోర్డు మెంబర్ దండ్యాల కరుణాకర్ రెడ్డి, వనమాల సోమయ్య, పల్లాజయపాల్ రెడ్డి, వై. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గౌరవనీయులైన శ్రీ భాష్యం ప్రవీణ్ గారి ఆర్థిక సహకారంతో నారా ఫౌండేషన్ చిలకలూరిపేట వారి ఆధ్వర్యంలో 2 ఉచిత అన్న క్యాంటీన్లలో ఉచిత అన్నదానం



**శుభ తెలంగాణ :(చిలకలూరిపేట )జూలై 18:**గౌరవనీయులైన శ్రీ భాష్యం ప్రవీణ్ గారి ఆర్థిక సహకారంతో నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిలకలూరిపేట పట్టణంలోని యన్ ఆర్ టి సెంటర్ రైతు బజార్ ఎదురు గల ఉచిత అన్నా క్యాంటీన్ -1 మరియు కళామందిర్ సెంటర్ నందు గల ఉచిత అన్న క్యాంటీన్ -2 నందు పేద వారికి ఉచితంగా భోజన వసతి కల్పించారు.
ఈ కార్యక్రమంలో నాదెండ్ల మాజీ %వీరా% కాటా శ్రీధర్, ఇర్ల పాడు మాజీ %వీూజ% తలమాల మార్తయ్య, జిల్లా తెలుగు యువత కార్యదర్శి అబ్దుల్ మజీద్, చుండి సురేష్, కె.వసంత్ ఇరతదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ భవన స్థలానికై శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి తో చర్చించిన దళిత సంఘాల నాయకులు




**శుభ తెలంగాణ మార్కాపురం, జులై 17:** మార్కాపురం శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్లో సోమవారం న దళిత సంఘాల నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని చర్చలు జరిగాయి. దళిత సంఘాలు సూచించిన ఏడు స్థలాల్లో ఒక స్థలాన్ని అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటానని మళ్లీ శుక్రవారం న చర్చలు జరిపి తుది నిర్ణయాన్ని ప్రకటిస్తానని ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి తెలపడంతో అందుకు దళిత సంఘ నాయకులు సానుకూలంగా స్పందించారు. ఈ చర్చల్లో బహుజన సైన్యం అధ్యక్షులు జనుమాలు నాగయ్య, బిఎస్పీ అధ్యక్షుడు సాంద్రపాడు కాలేబు, మాల మహానాడు, రమాబాయి అంబేద్కర్ యూత్, ఎమ్మార్పీఎస్, వి సి కె పార్టీ, వైయస్ఆర్సీపీ కౌన్సిలర్లు, ఇన్చార్జిలు, నందం శేఖర్ నూతలపాటి చెన్నకేశవులు రామాంజనేయులు, కిషోర్, దుర్గరావు, భుదాల సతీష్,పాపయ్య, గురయ్యా, కురాటి, చెన్నకేశవులు, ఉత్తంకుమార్, బాబి, లిడియా, రాజు, తిమోతి,సుబ్బయ్య, నాసర్,నాగయ్య, జాన్ వెస్లీ,బాబు తదితరులు పాల్గొన్నారు.

# నెత్తి మీద రూపాయి పెడితే అమ్ముడు పోని వారి మాటలు నమ్మొద్దు.

- పేపర్లో పడడానికి, టీవీలలో కనబడటానికి మాత్రమే రేవంత్ రెడ్డి.
- కాంగ్రెస్ పార్టీ గతంలో రైతుల ప్రాణాలను బలిగోన్నది.
- తెలంగాణ కోసం కేసీఆర్ ప్రాణ త్యాగానికైనా వెనుకాడరూ.
- నాకు కేసీఆర్ ఏ బాస్ మీడియేటర్లు ఎవరూ లేరు.
- తెలంగాణ కోసం చావనైనా చస్తా: ఎమ్మెల్యే శంకర్ నాయక్
- కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి.
- రైతుల నినాదంతో సభ మారుమోగింది.
- ఎమ్మెల్యే బానోత్.శంకర్ నాయక్.



**శుభ తెలంగాణ గూడూర్ మహబూబాబాద్)** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం వడ్డెరగూడెం గ్రామంలోనీ రైతు వేదికలో రైతుల కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే బానోత్.శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు మూడు గంటల కరెంటు రైతులకు చాలు అని ఆయన ప్రశ్నించడం ఏ విధంగా అన్నాడో ఆయనకు మతుండి మాట్లాడుతున్నాడో లేదో అర్థం కావడం లేదని నెత్తి మీద రూపాయి పెడితే అమ్ముడు పోయే వారి మాటలు నమ్మకూడదని చావు నోట్లో తలపెట్టి సాధించుకున్న ఈ తెలంగాణ రాష్ట్రం కోసం మన కేసీఆర్ ప్రాణ త్యాగం చేయడానికి అయినా వెనకాడ లేదు.ఎన్నో తెలంగాణ బిడ్డల బలిదానాలు ఈ తెలంగాణ గడ్డపై ఉన్నాయి. నిధులు నీళ్లు నిధులు నియమకాలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న మనం ఎన్నో వేల ఎకరాలకు లక్షల ఎకరాలకు సాగునీరు, తాగునీరు, అదేవిధంగా లక్షల ఉద్యోగుల భర్తీ చేపట్టి, నియామకాలు కూడా చేపట్టిన ఒకే ఒక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం అని ఆయన వివరిస్తూ కల్లబొల్లి మాటలు చెప్పే వారి మాటలు చెవిన పెట్టకుండా తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి బాటలో పయనిస్తుందని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ముస్లిం, క్రిస్టియన్ సబ్బండ జాతుల వారి కుటుంబాలలో వెలుగులు చూడాలని, రైతులకు 24 గంటల కరెంటు,రైతు బంధు, రైతు బీమా అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, రైతులకు 24 గంటల కరెంటు తో పాటు రైతులందరూ సంవత్సరానికి 3 పంటలు తీసే విధంగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే శంకర్ నాయక్ తెలుపుతూ, కెసిఆర్ ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలు చూస్తున్నామని ఆయన కొనియాడారు. రేవంత్ రెడ్డి పేపర్లో పడడానికి టీవీలలో కనబడడానికి మాత్రమే రాజకీయాన్ని దుర్బుద్ధితో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి వార్తల్లో నిలిస్తే ప్రజలు ఊరుకోరు. కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం ప్రజలు చెప్తారని ఆయన ఘాటుగా స్పందిస్తూ, గత కాంగ్రెస్ పాలనలో రైతులకు సరైన కరెంటు రాక రైతులు బావుల దగ్గరికి వెళ్లినప్పుడు కరెంట్ షాక్ తో, పాముకాటుతో, పిడుగులు పడి గుర్రై మరణించిన వారి సంఖ్య చాలా ఎక్కువ, అని ఇకనైనా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడుతున్నాయని, మరియు వడ్డెర గూడెం గ్రామంలో ఉన్న వారందరికీ సాగు చేసుకుంటున్న భూములకు అందరికీ వచ్చేలా పట్టాల పంపిణీ చేస్తామని అదేవిధంగా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. అవి తొందరలోనే గ్రామంలో ఉన్న లబ్ధిదారులందరికీ చేరుతాయని ఆయన వివరిస్తూ ప్రజల కోసం కేసీఆర్ ప్రభుత్వం ముందుండి నడుస్తుందని నాకు కేసీఆర్ తప్ప ఎవరు మీడియేటర్ లేరు. కేసీఆర్ నాకు భాస్ అని అంటూ చావనైనా చస్తా గాని పార్టీకి ఎలాంటి నష్టం చేయనని భగవంతుడు లాంటి కెసిఆర్ ను, నన్ను కొంతమంది దుర్బుద్ధితో చెడు మాటలు మాట్లాడుతున్నారని వారి మాటలు చెవిన పెట్టకుండా మీ మీ కార్యక్రమాలలో నిమగ్నం కావాలని ముందు జరగబోయే రోజులలో కార్యక్రమాలకు సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతులకూ 24 గంటల కరెంటు,3 పంటలు నినాదంతో రైతులందరూ చేతులు పైకెత్తి సంతోషం వెలిబుచ్చడంతో సభ ప్రాంగణం మార్మోగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు వెంకటకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ ఆరవీరన్న, సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ మరియు, ఎంపీటీసీ కిషన్ సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలు పట్టాల్సిన చేతులతో హాస్టల్ పనులు...?



**శుభ తెలంగాణ :**పుల్కల్ మండల కేంద్రంలో బిసి హాస్టల్ విద్యార్థులు హాస్టల్లో పని మనుషుల వ్యవహరిస్తున్నారు సోమవారం పులకల్ మండల కేంద్రంలో గల బీసీ హాస్టల్ లో ఉండి చదువుతున్న విద్యార్థులు హాస్టల్ అవసరాల కోసం పనిచేస్తున్నారు.బీసీ హాస్టల్ గ్రామానికి కిలోమీటర్ దూరంలో ఉంటుంది. హాస్టల్లో సర్కుల కోసం తప్పనిసరిగా గ్రామంలో ఉన్న కిరాణా షాపులకు రావాల్సిందే అయితే ఇందుకోసం హాస్టల్ వార్డెన్ లేదా అక్కడ పనిచేస్తున్న సిబ్బంది రావలసి ఉంటుంది. కానీ అక్కడి సిబ్బంది మాత్రం అందుకు విరుద్ధంగా హాస్టల్ విద్యార్థుల చేత వెట్టి చాకిరి చేస్తున్నారు.ఎక్కడ నుంచి చదువు కోసం వచ్చిన విద్యార్థుల చేత బీసీ హాస్టల్ వార్డెన్ పనులు చేయించడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు న్యూస్ ఇండియా తో ఆవేదన వ్యక్తం చేశారు.అయితే కిరణ దుకాణానికి వెళ్ళే దారిలో సంగారెడ్డి నుండి సింగూర్ వెళ్ళే రహదారి ఉండటంతో విద్యార్థులు ప్రమాదాలు గురయ్యే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు ఉన్నత అధికారులు హాస్టల్ వార్డెన్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మండల కేంద్రంలో సుమారు నాలుగు వసతి గృహాలు ఉన్నాయి. మండలంలో పనిచేస్తున్న తాసిల్దార్. ఎంపీడీవో సంబంధిత అధికారులు తనిఖీ చేయాల్సిన ఉన్న కనీసం హాస్టల్ సందర్శించిన రోజులు లేవు.

# కరెంటు పై కాంగ్రెస్ కోతలు మానుకోవాలి






- ఉచితం విద్యుత్ పై రేవంత్ వ్యాఖ్యలు విడ్డూరం
- వ్యవసాయాన్ని దండుగ చేసిన పాపం కాంగ్రెస్ దే!
- కాంగ్రెస్ పాలనలో అరిగోస పడ్డ రైతాంగం
- ఎండాకాలంలో గ్రామాలకు రావాలంటే ప్రజాప్రతినిధులు భయపడేవారు
- వేసవి సమావేశాలలో అసెంబ్లీ దద్దరిల్లేది
- కరెంటు కష్టాలు, కోతలతో, పవర్ హాలీడేలతో తల్లడిల్లినం
- సిఎం కెసిఆర్ వ్యవసాయాన్ని పండుగ చేశారు.
- తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత బిఆర్ ఎస్ దే!
- భూముల విలువలు పెరిగి రైతుల ఆత్మగౌరవం పెరిగింది
- రైతులకు ఉచిత కరెంట్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరి ని నిరసిస్తూ, పాలకుర్తి నియోజకవర్గం ముత్తారం, పాలకుర్తి రైతు వేదికల వద్ద రైతులతో కలిసి నిర్వహించిన సమావేశాల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫైర్

తొర్రూర్ **శుభ తెలంగాణ :**ఒకప్పుడు కరెంటు కష్టాలకు కారణమే కాంగ్రెస్! అసమర్థ, దుష్ట పాలన వల్ల రైతులు అరిగోస పడ్డారు. అందుకే ఆ పార్టీకి ప్రజలు చరమగీతం పాడారు. అయినా బుద్ధిరాలేదు. రేవంత్ రెడ్డి సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు. వ్యవసాయానికి కేవలం 3 గంటల కరెంటు చాలట. ఒక గంట కరెంటుతో ఒక ఎకరం పారించవచ్చట. వ్యవసాయం గురించి తెలిసినోడు మాట్లాడే మాటలేనా? కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలతో రైతులు నవ్వుకుంటున్నారు. నవ్వులపాలైన ఆ పార్టీని పాతాళంలో పాతి పెట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రైతులకు ఉచిత కరెంట్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరి ని నిరసిస్తూ, జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం, పాలకుర్తి మండలం, ముత్తారం, పాలకుర్తి రైతు వేదికల వద్ద రైతులతో కలిసి నిర్వహించిన సమావేశాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కాంగ్రెస్ వ్యాఖ్యలపై కన్నెర్ర చేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మూర?ంగా మాట్లాడుతున్నది. తప్పుడు ప్రచారాలు చేస్తున్నది. ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నది. దున్నపోతు ఈనింది అంటే.. దొడ్లో కట్టేయమన్నట్లే ఉంది. వ్యవసాయాన్ని దండుగ చేసిన పాపం కాంగ్రెస్ దే! అత్యధికంగా ప్రజలు ఆధారపడ్డ వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిన పాపమే కదా. ఈ రోజు ఈ లోపాలకు కారణం. రైతులు కాంగ్రెస్ పాలనలో అరిగోస పడ్డారు. సాగునీరు అందక, ప్రాజెక్టులు లేక, భూ గర్భ జలాలు అడుగంటి, తాగునీటికి కూడా తల్లడిల్లారు. కరెంటు కష్టాలు, కోతలతో, పవర్ హాలీడేలతో తల్లడిల్లినం. అని మంత్రి ఎర్రబెల్లి ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ హయాంలో కాలిపోయే మోటార్లు, స్టార్లు, ఎండిపోయిన పైర్లు అసెంబ్లీలో ప్రదర్శించి, అల్లరి చేసే పరిస్థితి నాడు ఉండేది. వాటితోనే అసెంబ్లీ దద్దరిల్లేది. వ్యవసాయం దండుగ అనేది. ఎరువులు, విత్తనాల కొరత, నకిలీలు, సాగునీరు లేక, కరెంట్ రాక అంతా ఆగమాగం ఉండేది. రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుర్మార్గ పాలన అనాడు సాగింది. ఎండాకాలంలో గ్రామాలకు రావాలంటేనే ప్రజాప్రతినిధులు భయపడేవారు అని ఆనాటి పరిస్థితులను మంత్రి రైతులకు వివరించారు. అందుకే 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడారు.ఆ పార్టీని ప్రజలు పాతాళానికి తొక్కినా బుద్ధిరాలేదు. అవగాహన లేని నాయకత్వం, ప్రజలను అయోమయానికి గురి చేసే విధంగా చేస్తున్న వ్యాఖ్యలు చూస్తే, ఆ పార్టీ పని అయిపోయిందని తేలిపోతున్నదని మంత్రి ఎర్రబెల్లి వివరించారు.

సిఎం కెసిఆర్ వ్యవసాయాన్ని పండుగ చేశారు.

ఇదే దశలో సీఎం కెసిఆర్ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి, కాళేశ్వరం వంటి ప్రపంచంలోనే అతి గొప్ప ప్రాజెక్టులు కట్టి, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారన్నారు. సాగునీరు పుష్కలంగా లభిస్తున్నదని, కోతలు లేని, నాణ్యమైన విద్యుత్ నిరాటంకంగా వస్తున్నదని, దీంతో పంటలుబాగా పండి, రైతులు సంతోషంగా ఉన్నారని, రైతుల పంటలను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రాష్ట్రంలో రైతును రాజును చేసిన ఘనత సీఎం కెసిఆర్ కే దక్కుతుందన్నారు. భూముల విలువలు పెరిగి రైతుల ఆత్మగౌరవం పెరిగింది తద్వారా భూముల విలువలు పెరిగాయని, అమ్మేవారే లేకుండా పోయారని, అలాగే రైతుల ఆత్మగౌరవం పెరిగిందని, ఆ విధంగా అనేక చర్యలను సీఎం కెసిఆర్ తీసుకున్నారని మంత్రి ఎర్రబెల్లి వివరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేక వ్యాఖ్యలపై మండి పడ్డారు. తీవ్రంగా విమర్శించారు. తమ అనుభవాలను పంచుకున్నారు. కేవలం 3 గంటల పాటు కరెంటు చాలు అనడం అవగాహన రాహిత్యం అన్నారు. ఒక గంటలో ఒక ఎకరం పారడం కూడా సాధ్యం కాదన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సమితి కోఆర్డినేటర్లు, సభ్యులు, పలువురు రైతులు, ప్రత్యేకించి మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమిష్టిగా పని చేద్దాం





**10వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా చీరాల మహేష్**

**11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కర్నాటి బాలరాజు**

**12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వేముల ఆనంద్**

**ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం**

**పోచంపల్లి కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు భారత లవ కుమార్**

**భూదాన్ పోచంపల్లి, శుభ తెలంగాణ :**కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమిష్టిగా కలిసి పని చేద్దామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం, భారత లవ్ కుమార్ అన్నారు. భూధాన్ పోచంపల్లి మున్సిపల్ పరిధిలో 10, 11, 12వ మున్సిపల్ పరిధి కాంగ్రెస్ పార్టీ వార్డు సమావేశాలు కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు భారత లవ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం పాల్గొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రేపు జరగబోయే ఎన్నికల్లో కుంభ అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు ప్రయత్నం చేయాల్సిందిగా కాంగ్రెస్ శ్రేణులకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పిలుపునిచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా గతంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఇప్పుడు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలని క్లుప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు వివరించారు.రాబోయే



కాలంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా అందరు పని చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. భూదాన్ పోచంపల్లి విషయానికి వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసిందని ఈ టీఆర్ఎస్ పార్టీ కేవలం రోడ్డు తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకుపోవాల్సిందిగా తెలియజేయడమైనది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్ప తెలంగాణ ప్రజలకు పూర్తి న్యాయం జరగదని అందుకొరకు ప్రతి ఒక్కరు కంకణం బద్ధులై కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా చీరాల మహేష్, 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కర్నాటి బాలరాజు, అదే విధంగా 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వేముల ఆనంద్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు మరి నర్సింహారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ గునిగంటి రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు భోగభానుమతి విష్ణు, మోట రజిత రాజు, మహిళా అధ్యక్షురాలు మెరుగు శశికళ, కడివేరు వెంకటేశం, వేముల పాండు, సూరపెల్లి రాము, గునిగంటి వెంకటేశం, చేరాల సుధీర్, బిజిలి కుమార్, గోలి యాదగిరి, పెండెం కైలాసం, సూరపల్లి శ్రీనివాస్, చిక్క బిక్షపతి, గుండేటి శ్రవణ్, భోగ స్వామి, కుమార్, మోటే మహేష్, కొంగరి రాజు,రుద్ర చందు, చింతగింది దామోదర్, వనం కృష్ణ, సూరపల్లి సుధాకర్, సీత కృష్ణ వేముల శ్రీనివాస్, వెంకటేశం, సామల సుధాకర్ రెడ్డి, వేముల నరేష్, మప్పం నవీన్, జింకల కుమార్, జింకల జయసూర్య, దుద్యాల బాలకృష్ణ, తన్నీరు శ్రీధర్, కొండ వెంకటేశం, అజాజ్ కర్నాటి సుధారాణి, ఇబ్రహీంపట్నం అంజమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ డిసిపి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన:కిక్కరి గోపిశంకర్ యాదవ్...



**ఎల్బీనగర్, జులై 17 శుభ తెలంగాణ :**రాచకొండ కమిషనరేట్ ఎల్బీనగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి శ్రీ ఐపీఎస్ జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి మొక్కతో శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ సురక్ష సేవా సంఘం అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అండర్ వాటర్ స్పోర్ట్స్ చైర్మన్ కిక్కరి గోపిశంకర్ యదవ్.

# ఈ సారి ఆచారి కే పట్టం కట్టబోతున్న నియోజకవర్గ ప్రజలు.

ఇర్విన్ బీజేపి యువనాయకులు దామర్లలి అశోక



రంగారెడ్డి జిల్లా **శుభ తెలంగాణ :** బూత్ స్వశక్తి కర్ణ అభియాన్ కార్యక్రమంలో భాగం గా కల్వకుర్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాలను తిరుగుతున్న ఆచారి గారికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని ఈసారి కచ్చితంగా కల్వకుర్తి ఎమ్మెల్యేగా చూడబోతున్నామని నియోజకవర్గ ప్రజలు అంటున్నరని బిజెపి యువ నాయకులు దామర్ల అశోక్ అన్నారు. 40 సంవత్సరాల నుంచి కల్వకుర్తి ప్రజల బాగోగులు చూస్తు ప్రజల మధ్యనే ఉంటున్న నాయకుడిని మనం ఇక వదులుకోకూడదని, ఆచారి గారిని గెలిపించుకొని కల్వకుర్తి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రజలు వ్యక్త పరుస్తున్నారని ఆయన వివరించారు.

# ట్రాన్స్ఫార్మర్ దొంగల అరెస్ట్ రిమాండ్ కు తరలింపు..

**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ లోని పలు మండలాల్లో ట్రాన్స్ ఫార్మర్ లను దొంగలించిన దొంగలను అరెస్టు చేసి రిమాండ్ చేస్తున్నట్టు కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే నిన్న అనగ ఆదివారం మధ్యాహ్నం సమయంలో పిట్లం బస్టాండ్ ప్రాంతంలో పిట్లం ఎస్ఐ విజయ్ కొండ తన సిబ్బందితో రోడ్డుపై వాహనాలు తనిఖీ చేస్తుండగా బస్టాండ్ ముందు రోడ్డుపై ఒక వ్యక్తి పోలీస్ వారిని చూసి ఒక గోనె సంచిలో ఎదో ఒక వస్తువుతో పారిపోతుండగా వ్యక్తి ఎందుకు పారిపోతున్న డ నీ ఆ వ్యక్తిని గమనించి పిట్లం ఎస్సై విజయ్ కొండ పోలీస్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు.




# బయ్యారం పెద్ద చెరువు పై కొనసాగుతున్న ఆందోళన

- గోదావరి జలాలను బయ్యారం పెద్ద చెరువుకు అనుసంధానం చేయాలి
- పెద్ద చెరువు కాలువలను శాశ్వత మరమ్మత్ చేయాలి
- అఖిలపక్షం ఆధ్వర్యంలో కొనసాగుతున్న దశల వారి ఆందోళనలు



**శుభ తెలంగాణ** :మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... అఖిలపక్షం రైతు సంఘాల ఆధ్వర్యంలో బయ్యారం పెద్ద చెరువు శిథిలావస్థలో ఉన్న కాలువలను సోమవారం పరిశీలన కోసం సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మండ రాజన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తుడుం వీరభద్రం, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు జగ్గన్న, ప్రతిఘటన జిల్లా కార్యదర్శి ఎస్కె సైదులు, టిడిపి నాయకులు నామ బాబురావు లు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు బయ్యారం పెద్ద చెరువుకు అనుసంధానం చేసి బ్యాలెన్స్ రిజర్వాయర్ గా చేస్తామని ప్రకటించిన శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ హామీని నేటికి నెరవేర్చకపోవడం సిగ్గుచేటన అన్నారు. మండలంలో జడ్పిటిసి, జడ్పీ చైర్మన్ గా, జిల్లా మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే హరిప్రియ ప్రజా ప్రతినిధులు ఉన్నప్పటికీ బయ్యారం చెరువు అభివృద్ధికి నోచుకోకపోవడం, ఎక్కడ చేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉందని వారు విమర్శించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ బయ్యారం పెద్ద చెరువు కాలువలు పూర్తిగా గండ్లపడి తూముల శిథిలావస్థలో ఉన్నాయి. అయినప్పటికీ ఇరిగేషన్ అధికారులు, పనులు ప్రారంభించకపోవడం తో రైతులు ఆందోళనలకు గురవుతున్నా , ప్రజా ప్రతినిధులు పట్టీ పట్టనట్లుగా వ్యవహరించడం బాధ్యత రాహిత్యంగా వ్యవహరించడం హాస్యాస్పదమన్నారు. బయ్యారం మండల అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినప్పటికీ నేటికీ పట్టించుకోకపోవడం రైతుల పట్ల ప్రభుత్వం,ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధి అర్థమవుతుందని, ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తు కార్య చరణను ప్రకటించి ఆందోళనలో చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయిని శ్రీనువా స్ రెడ్డి, పెద్దిన వెంకటేశ్వర్లు, నూతక్కి భూషణరావు,బందెల కళింగ రెడ్డి, నూతక్కి మధుసూదన్, తిరుపతిరావు, రమణారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మతి భ్రమించి మాట్లాడుతున్నా రేవంత్ రెడ్డి: బాలెంల అరవింద్



**శుభ తెలంగాణ** : టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి మతిభ్రమించినట్లుగా మాట్లాడుతున్నాడని ముఖ్యమంత్రి, మంత్రులపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ నోటికి వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్ అన్నారు, సోమవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో నీ పాత్ర ఏంటి ఆంధ్రబాబు చంద్రబాబుకు తొత్తుగా ఉన్నావు, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నావు, తెలంగాణ రైతులకు 3 గంటల కరెంటు 8 గంటల కరెంటు సరిపోతుందని మాట్లాడిన నీవు ఇప్పుడు రైతులు అందరు వ్యతిరేకమయ్యేసరికి 24 గంటలు అని మాట్లాడుతున్నావు అన్నారు, ఖబర్దార్ రేవంత్ రెడ్డి నీవు ప్రజల మధ్యలో తిరగడానికి అనర్హుడవని ఇకనైనా కల్లబొల్లి మాటలతో తెలంగాణ ప్రజలను మోసం చేద్దాం అనుకుంటే నీ మాటలను నమ్మడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరని తెలంగాణ రైతుల పొట్టకొట్టి రాజకీయాలు చేద్దాం అనుకునే రేవంత్ రెడ్డికి రాబోవు ఎన్నికల్లో తగిన గుణపాఠం రైతన్నలే బుది చెబుతారని హెచ్చరించారు.

## దేవరకొండ నియోజకవర్గం లో భారీ మెజారిటీతో గెలవనున్న రమావత్ రవీంద్ర కుమార్ నాయక్



**శుభ తెలంగాణ** : -సబ్బండ వర్గాల అభివృద్ధే లక్ష్యంగా విప్లవాత్మక సంస్కరణలు -ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణలో ప్రతి గ్రామం ఆదర్శం -రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి విప్లవాత్మక పథకాలు -బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నట్వ గిరిధర్ గారు మాట్లాడుతూ.....ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం గల్లీల్లో మొదలైన కొట్లాట ఢిల్లీని ఉప్పెనలా తాకిందన్నారు. 22 ఏండ్ల రాజకీయ ప్రస్థానం ఉన్న బీఆర్ఎస్ పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా మారడంతో పాటు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నదని అన్నారు. జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందన్నారు. తెలంగాణ రథసారథి సీఎం కేసీఆర్ మరో ప్రస్థానానికి నాంది పలికారని అన్నారు. బీఆర్ఎస్ జెండా ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించి చైతన్యపరచాలని పార్టీ శ్రేణులను వారు కోరారు. 'రాష్ట్ర సాధన ఉద్యమం నుంచి తప్పుకుంటే రాళ్లతో కొట్టి చంపండి' అని కార్యకర్తల్లో స్ఫూర్తి నింపిన మ హ నీయుడు కేసీఆర్ అని అన్నారు. ప్ర త్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న తొమ్మిదేండ్లలో అబ్బురపరిచే ప్రగతిని సాధించామని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధకుడు,స్వాప్నికుడైన కేసీఆర్ సుపరిపాలన మళ్ళీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం వస్తుంది

## కల్వకుర్తి నియోజవర్గంలో గుడిసె లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే ఉప్పల ట్రస్ట్ లక్షం



(రంగారెడ్డి జిల్లా (ఇర్విన్) **శుభ తెలంగాణ** :
రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం
కోనాపూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్నగారు కుమారుడైన డాక్టర్ అఖిల్ సహకారంతో కామినేని డాక్టర్లచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు
జడ్పీటీసీ వెంకటేష్ మాట్లాడుతూ కోనాపూర్ గ్రామంలో ప్రజలందరు వివిధ రకాలైన వ్యాధులతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారి కోసం ఉచితంగా 235 మంది కి బీపీ షుగర్ సంబంధిత పరీక్షలు చేసి ఉచితంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కావలసిన మందులు అందజేశారు
అదే క్రమంలో గ్రామంలో వీధుల్లో పర్యటిస్తూ నిరుపేదలైన 15 సంపూర్తి ఇండ్ల కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి కావలసిన సహాయ సహకారం ట్రస్టు ద్వారా అందిస్తాం అన్నారు
గుడిసెలో నివసిస్తున్న ఐదు కుటుంబాలకు ట్రస్టు ద్వారా పూర్తి ఇల్లు నిర్మిస్తాం అన్ని చెప్పారు
1. సూరిగిమాళ్ళ జంగయ్య
2. బొడ్డుపల్లి జంగమ్మ
3. కంబాలపల్లి సలయ్య
4. వగ్గు చిన్న రాములమ్మ
5. కమ్మరి నర్సమ్మ ఐదు కుటుంబాలు గుడిసెల నివసిస్తున్న ఇండ్ల కు నిర్మాణాలకై శంకుస్థాపన చేసి ప్రారంభించారు గ్రామంలోని
గ్రామాలలో ప్రజలందరికీ ఆ మల్లప్ప అయ్యా సాగరం శివయ్య దేవుడు ఆశీస్సులతో బాగుండాలని కోరారు ఎవరికైనా ఆపద సమయంలో ఆదుకుంటానని చెప్పారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లమ్మ యాదయ్య, తిరుమని శ్రీశైలం గౌడ్,చీపునుంతల సర్పంచ్ రఘుపతి, మాజీ ఎంపిటిసి యాదయ్య, కిషోర్ నాయక్, జగన్, విజేష్, మహేష్, అంజాద్, కుమార్, శేఖర్ సూరిగిమాళ్ళ, గౌండేమోని శ్రీనివాస్ గౌడ్, గొడుగు చంద్రకాంత్, సూరిగిమామల్ల యాదగిరి, సూరిగిమాళ్ళ వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

## ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా

యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలి -మండలం అధ్యక్షులు ఈదురు ఐలయ్య



**శుభ తెలంగాణ** :సోమవారం పెద్దవంగర మండల %దీ=హా% పార్టీ కార్యాలయంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ కల్పిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ప్రారంభించడం జరిగింది .తరువాత మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన ట్రస్ట్ ద్వారా కలిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కు పెద్దవంగర మండలంలోని 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఈ మేళాను ఉపయోగించుకోవాలని అన్నారు.(ఈ ఉచిత మేళా డ్రైవింగ్ లైసెన్స్ అప్లికేషన్ లను ఈనెల 17వ తేదీ నుండి ఈనెల 31వ తేదీ వరకు పెద్దవంగర మండల %దీ=హా% పార్టీ కార్యాలయంలో తీసుకోవడం జరుగుతుందిఅని అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ %ఖీూజూ% వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్,మండల పార్టీ ఉపాధ్యక్షులు కనుకుంట్ల వెంకన్న,మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఎదునూరి శ్రీనివాస్,మండల కోఆప్షన్ మెంబర్ మొహ్మద్ ముజీబ్,పెద్దవంగర గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి,కోరిపల్లి గ్రామ రైతు కోఆర్డినేటర్ బొమ్మిడి కృష్ణ రెడ్డి, మండల %ంఎ% సెల్ ప్రధాన కార్యదర్శి దంతలపెల్లి ఉపేందర్, మండల పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గద్దల వెంకన్న, కోరిపల్లి గ్రామ పార్టీ కార్యదర్శి ఎడ్ల చిరంజీవి,%దీ=హా% నాయకులు గాజుల ప్రసాద్ రావు,మహంకాళి యాకయ్య,బోగోజు ఆచారి, ఇమ్మడి వెంకన్న,వెంకటయ్య, యువకులు తదితరులు పాల్గొన్నారు..

## గ్రామ పంచాయతీ కార్మికుల అర్ధ నగ్న ప్రదర్శన



**శుభ తెలంగాణ** :సోమవారం రోజు పెద్దవంగర మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు జీ వో నెంబర్ 51 ని సవరించాలి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతి కొనసాగించాలి ఉద్యోగ భద్రత కల్పించాలని 12వ రోజు గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె లో అర్ధ నగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేశారు.

## ఘనంగా మాజీ మంత్రి నెమరుగోమ్ముల యతిరాజారావు జయంతి వేడుకలు

నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు -కుమ్మరి రామ్మూర్తి ఆధ్వర్యంలో



**శుభ తెలంగాణ** :సోమవారం రోజున వద్దేకొత్తపల్లి కేంద్రంలో మాజీమంత్రి నెమరుగోమ్ముల యతిరాజారావు 93వ జయంతి సందర్భంగా పెద్దవంగర మండల నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు కుమ్మరి రామ్మూర్తి విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించి, స్వీట్లు పంపిణీ చేశారు, వద్దేకొత్తపల్లి గ్రామస్తులు పేదల గుండెల్లో నిలిచిపోయిన నాయకుడు అని అన్నారు,ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించుకున్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మడవెల్లి వెంకటేశ్వర్లు, ముత్తినేని మల్లయ్య, బందు సత్యనారాయణ, కారోబార్ పరుశరాములు, తుర్క విజయ్, తెట్టెల హరీష్, బండారి అనిల్,గ్రామస్తులు తంగళ్ళపల్లి పోతులూరు, సింగిటపు మల్లయ్య, కేశబోయిన మల్లేష్, చిలుసాని సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ టు నూతన కమిటీ ఎన్నిక చెల్లదు...

- కాలనీ లో రెండు గ్రూపులుగా విభజించి పాలిస్తున్న కార్పొరేటర్ దాన గళ్ళ అనిత...
- పోలీస్ స్టేషన్లో మరో ఫిర్యాదు చేయబోతున్న బైరుగొండ మల్లేష్...



**మేడిపల్లి, జులై 17శుభ తెలంగాణ** : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ టు ఏకపక్షంగా ఎన్నుకున్న నూతన కమిటీ చెల్లదని కాలనీ అధ్యక్షుడు బైరుగొండ మల్లేష్, అన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ టు లో అధ్యక్షుడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. కార్పొరేటర్ భర్త దానగాళ్ళ యాదగిరి ,తన అగడాలకు కాలనీ అధ్యక్షుడైన నేను అడ్డువస్తున్నాడనే నెపంతో గతంలో అనుచరులతో దాడి చేశాడని,ఇప్పుడు ఎలాంటి సమాచారం లేకుండా ఐక్యంగా ఉన్న కాలనీలో అలజడి సృష్టించాలని కాలనీ కమిటీ పేరుతో కొందరు వ్యక్తులతో నూతన కమిటీ ఏర్పాటు చేయించాడని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్నామన్నారు.నాపై కక్ష్యతో ఇలాంటివి చేస్తున్నారని,ప్రస్తుతం ఉన్న కాలనీ కమిటీ రద్దు చేయకుండా ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాలు చెల్లవన్నారు.వచ్చే వారంలో కాలనీవాసులతో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## కొనసాగుతున్న గ్రామ పంచాయితీ సిబ్బంది 12 వ రోజు సమ్మె




**శుభ తెలంగాణ** :పారిశుద్ధ కార్మికుల 12వ రోజు సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని ప్రతి దుకాణాలలో ర్యాలీ తీస్తూ భిక్షాటన చేసినారు, మండల పరిధిలోని 17 గ్రామాల పంచాయతీ సిబ్బంది పారిశుధ్య కార్మికులు, బిల్లు కలెక్టర్లు, కారోబార్లు, పంపు డ్రైవర్లు, ఎలక్ట్రిషన్లు, సపాయ్ పాల్గొన్నారు. గ్రామ పంచాయితీ సిబ్బంది మండల అధ్యక్షుడు బాలెంల మల్లయ్య మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని 11వ పిఆర్సి లో నిర్ణయించిన బేసిక్ 19,000 వేల రూపాయల వేతనాన్ని చెల్లించాలి, జీవో 60 ప్రకారం స్వీపర్లకు 15,000 వేలు వేతనం చెలించాలి, పంప్ ఆపరేటర్లకు, ఎలక్ట్రిషన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లకు 19,500 వేలు వేతనం నిర్ణయించాలి అని అన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి 10 లక్షల నష్టపరియాన్ని ప్రభుత్వమే చెల్లించాలి. కారోబరు బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలి. గ్రామపంచాయతీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలు అమలు చేయాలి. జీవో నెంబర్ 51 ను సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి. పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా గ్రావిటీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఆదివారాలు పండుగ సెలవులు జాతీయ అర్జిత సెలవులు దినాలుగా అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బోనాల శివ, లింగాల, మందుల మల్లేష్, సోమన్న కృష్ణ, మహమ్మద్ సాజిత్, మందుల అంజయ్య, పనుమటి సోమయ్య, ననుబోతు అవిలయ్య, బుర్రు సునీల్, బీరప్ప, చిత్తలూరి అయోధ్య, వంగూరి రాములమ్మ, చింతలూరి గంగమ్మ తదితరులు పాల్గొన్నారు

## సోమవతి అమావాస్య రావి చెట్టుకు ప్రత్యేక పూజలు ..



**శుభ తెలంగాణ** :సోమావతి అమావాస్య సందర్భంగా కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ఆలయాల్లో మహిళలు ఉదయాన్నే ఆలయాలకు చేరుకుని రావి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం తో కలిసి వచ్చే అమావాస్యని సోమావతి అమావాస్య అంటారని తెలిపారు . ఈ అమావాస్య సందర్భంగా మహిళలు రావి చెట్టు చుట్టూ 108 ప్రదర్శనలు చేస్తారని , ఇలా చేయటం ద్వారా నిండు నూరేళ్ళు సౌభాగ్యం తో ఉంటారని అంతేకాక ఏమైనా దోషాలు ఉంటే తొలిగి పోతాయని భక్తుల విశ్వాసం అని తెలిపారు . కార్తీక మాసంలో సోమవారం అమావాస్య రావటం ఎంతో విశేషం అని , శివుడికి ఉదయాన్నే పూజలు నిర్వహిస్తే సఖల దోషాలు హరిస్తాయని అన్నారు .

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com